వాషింగ్టన్ రాష్ట్రం
**పిల్లలు, యువత మరియు కుటుంబాల విభాగము**
1500 Jefferson Street, SE • P.O. Box 40975 • Olympia WA 98504-0975


**ARCHIVED DOCUMENT.** As of July 1, 2022, this document is no longer in force.

జూన్ 8, 2020
తల్లితండ్రులకు ఉత్తరము

మొదట, మీరు ఈ లేఖ చదివినప్పుడు మీరు మరియు మీ కుటుంబం సురక్షితంగా మరియు ఆరోగ్యంగా ఉన్నారని నేను ఆశిస్తున్నాను. గత కొన్ని నెలల్లో జీవితంలో జరుగుతున్న పెద్ద మార్పులకు మీలాగే మేము కూడా సర్దుబాటు చేస్తున్నందున మీ సహనానికి మరియు అవగాహనకు ధన్యవాదాలు. ఈ క్లిష్ట సమయాల్లో కుటుంబాల ఆశావాదం, వశ్యత మరియు స్థితిస్థాపకతను మేము అభినందిస్తున్నాము. వర్చువల్ సేవలకు మారడాన్ని మీలో కొందరు అభినందించినప్పటికీ, వ్యక్తిగత సేవలను విరామం కల్పించడం మరి కొంతమందికి సులభతరం కాదని మేము అర్థం చేసుకున్నాము.

వాషింగ్టన్ స్టేట్‌లో COVID-19 యొక్క కాలానుగత ప్రభావం, మరియు పిల్లలు, మరియు కుటుంబాల సేవలను మరియు వారికి సేవలను అందించే వారి ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల ఉన్న ఆందోళన ఆధారంగా, ఎర్లీ సపోర్ట్ ఫర్ ఇన్ ఫాంట్స్ అండ్ టాడ్లర్స్ (ESIT) రాష్ట్ర కార్యాలయం, వారి వ్యక్తిగత సేవలను పరిమిత మినహాయింపులతో నిలిపి వేతలోనే కొనసాగించి ఉంచాలి అని నిర్ణయించింది.

వర్చువల్ సేవలకు మారిన మీలో చాలా మంది అనుకూలతను, సేవలకు సులువుగా యాక్సెస్ మరియు ప్రొవైడర్ల నుండి మెరుగైన కోచింగ్ ను ఆస్వాదించారని మేము విన్నాము. వర్చువల్ సేవల ప్రభావానికి మద్దతు ఇచ్చే చాలా పరిశోధనలు ఉన్నాయి మరియు ఈ సేవా డెలివరీ విధానం ఒక ఎంపికగా కొనసాగుతుంది.

మీరు వ్యక్తిగతంగా అందింపబడే సేవలను స్వీకరించడానికి వేచి ఉండాలని నిర్ణయించుకున్న తల్లిదండ్రులు అయితే, వర్చువల్ సేవలను ఒకసారి ప్రయత్నించమని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను *వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో,* మీ *పిల్లల జీవితంలో ప్రాముఖ్యమైన సమయం కోల్పోకుండా ఉండాలని మేము కోరుకుంటున్నాము*
వర్చువల్ సేవల ద్వారా అన్ని అవసరాలను తీర్చలేమని మాకు తెలుసు. పిల్లలు మరియు కుటుంబాల యొక్క అన్ని వ్యక్తిగత అవసరాలను తీర్చడానికి, వ్యక్తి-గత సేవలకు అందరూ మరింత విస్తృతంగా తిరిగి రాకముందే, పిల్లలకు కావాల్సిన కాల పరిమితితో కూడిన వ్యక్తి గత -సేవలకు మినహాయింపులను గుర్తించడానికి గాను మేము వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాము. పిల్లలు, తల్లిదండ్రులు మరియు సేవలను అందించే సిబ్బంది యొక్క భద్రతకు భరోసా ఇచ్చే విధముగా అటువంటి సేవలను ఎక్కడ మరియు ఎలా అందించాలో మేము నిర్ణయిస్తాము. మీ పిల్లలకి ఈ పరిమిత వ్యక్తి-గత సేవలు అవసరమని మీరు విశ్వసిస్తే, దయచేసి అందుబాటులో ఉన్న కాలవ్యవధి మరియు ఎంపికలను చర్చించడానికి మీ సేవా ప్రదాతని సంప్రదించండి.

ARCHIVED

వ్యక్తి-గత సేవలకు సురక్షితంగా మరల్చే ప్రణాళికను సమర్ధించటానికి, సర్వీసు ప్రొవైడర్లు మరియు కుటుంబాలు రెండింటినీ కలిగి ఉన్న ఒక చిన్న టాస్క్ గ్రూప్, గవర్నర్ ఇన్‌స్లీ యొక్క సురక్షిత ప్రారంభానికి అనుగుణంగా ESIT కోసం ఒక ప్రణాళికను అభివృద్ధి చేయడానికి సమావేశమవుతోంది.

ఈ టాస్క్ గ్రూప్ యొక్క లక్ష్యాలు ఈ విధముగా ఉన్నాయి:

1. మినహాయింపులు వర్తింపజేయడానికి గాను సిఫారసులను అభివృద్ధి చేయడం అనేది అత్యవసర, స్వల్పకాలిక అవసరాలను కలిగి ఉన్న శిశువులు మరియు పసిబిడ్డల యొక్క చిన్న సమూహానికి వ్యక్తిగతంగా మద్దతు పొందటానికి అనుమతిస్తుంది.
2. గవర్నర్ ఇన్‌స్లీ యొక్క సురక్షిత ప్రారంభ ప్రణాళికకు అనుగుణంగా ప్రాంతీయ విధానాన్ని ఉపయోగించి వ్యక్తి-గత సేవలకు తిరిగి మారడానికి ఒక ప్రణాళికను అభివృద్ధి చేయడం.

మా ప్రణాళికలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ESIT సర్వీసు ప్రొవైడర్ల నుండి మరియు ముఖ్యంగా కుటుంబాల నుండి కలిగి ఉన్న ఫీడ్ బ్యాక్ ఉంటుంది.

అతి త్వరలో మేము కుటుంబ సర్వే కూడా పంపిణీ చేయబోతున్నాము, ఈ కష్ట సమయంలో ESIT సేవలను పొందుతున్న కుటుంబాల అనుభవాలను మరియు సవాళ్లను అర్థం చేసుకోవడానికి ఇది మాకు సహాయపడుతుంది.

మీరు టాస్క్ గ్రూపుతో భాగస్వామ్యం చేయాలనుకుంటున్న ప్రశ్నలు, ఆందోళనలు లేదా ఆలోచనలు ఉంటే, దయచేసి నన్ను laurie.thomas@dcyf.wa.govవద్ద సంప్రదించండి.

మీతో కలిసి చేస్తున్న ఈ పని లో మీ సహనానికి మేము కృతజ్ఞతలు.

భవదీయులు,

Laurie Thomas
అడ్మినిస్ట్రేటర్
ఎర్లీ సపోర్ట్ ఫర్ ఇన్ఫాంట్ మరియు టోడ్లర్ ప్రోగ్రామ్

ARCHIVED